
గుడ్లూరులో ప్రత్యేక అలంకరణలో నీలకంఠేశ్వరుడు


పూలతో ప్రత్యేక అలంకరణలో మిట్టపాలెం నారాయణస్వామి మూల విరాట్


పొన్నలూరు:చెన్నిపాడులో ప్రత్యేక అలంకరణలో సంగమేశ్వర స్వామి


కట్టకిందపల్లెలో విశిష్ట అలంకరణలో పార్వతీ విగ్రహమూర్తి


నారాయణస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్

జగమంతా నీవే కదా జంగమా

- భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి పర్వదినం
- శివనామస్మరణతో మార్మోగిన శివాలయాలు


సింగరాయకొండ-చెట్టుమహాలక్ష్మమ్మ దేవస్థానంలో లక్ష బిల్వార్చన


నందనమారెళ్ల ఆలయంలో ఎమ్మెల్యే బుర్రా ప్రత్యేక పూజలు


పొన్నలూరు: సంగమేశ్వరం ఆలయంలో పూజలు చేస్తున్న వరికూటి అశోక్‌బాబు


కందుకూరులో భక్తులతో కిటకిటలాడిన సోమేశ్వరస్వామి ఆలయం


టంగుటూరులో అంగాళపరమేశ్వరి ఆలయంలో పూజలో వరికూటి


సింగరాయకొండ- చిన్నకనుమళ్లలోని అమర లింగేశ్వరస్వామి దేవస్థానంలో శివలింగానికి పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


జమ్ములపాలెం భక్తులకు అన్నదానం చేస్తున్న ట్రస్టు సభ్యులు

సీఎస్‌పురం: మహా శివరాత్రి పర్వదినాన్ని ప్రజలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రముఖ పుణ్యక్షేత్రాలైన భైరవకోన, నారాయణస్వామి ఆలయాలతో పాటు అయ్యలూరివారిపల్లి సమీపంలోని తిరుమలనాథ స్వామి ఆలయం, నలజనంపాడు సమీపంలోని కూడలి సంగమేశ్వరస్వామి ఆలయం, సీఎస్‌పురంలోని కామాక్షి సమేత చంద్రమౌళేశ్వరస్వామి ఆలయం, నారకొండ నారాయణస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. సంగమేశ్వర స్వామి ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం జరిపించారు. కామాక్షి సమేత చంద్రమౌళేశ్వర స్వామి ఆలయంలో గణపతి నవగ్రహ సహిత రుద్రహోమం, పార్వతీ పరమేశ్వరుల కల్యాణం జరిపించారు. తిరుమలనాథ స్వామి ఆలయంలో పుట్టకు పూజలు, గోపూజ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు.

పామూరు: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శైవక్షేత్రాలు శివనామస్మరణతో మార్మోగాయి. స్థానిక వల్లీసమేత భుజంగేశ్వరస్వామి, ద్వాదశజ్యోతిర్లింగ ఆలయం, బొట్లగూడూరులోని కామాక్షీసమేత రామలింగేశ్వరస్వామి ఆలయం, దాదిరెడ్డిపల్లె పార్వతీసమేత నీలకంఠేశ్వరస్వామి ఆలయం, మోపాడు పంచాయతీ పరిధిలోని గొందిమల్లేశ్వరస్వామి ఆలయాల్లో స్వామికి ఏకాదశ రుద్రాభిషేకాలు, అమ్మవారికి కుంకుమపూజ, పంచామృతాభిషేకం నిర్వహించారు. వల్లీసమేత భుజంగేశ్వరస్వామికి వేదమంత్రాల నడుమ కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, జొన్నలగడ్డ గోవిందయ్య, గాజులపల్లి వెంకటేశ్వరరెడ్డి, రాగిపాటి సుధాకర్, దేవస్థాన చైర్మన్ గుర్ర వెంకటేశ్వర్లు, పసుపులేటి రఘురాం పాల్గొన్నారు.

వెలిగండ్ల: మహాశివరాత్రి వేడుకలు వైభవంగా జరిగాయి. కంకణంపాడు శివాలయంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేశారు. సింగిల్‌విండో మాజీ చైర్మన్ పొల్లా సుబ్రహ్మణ్యం దంపతులు, పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు కుటుంబసమేతంగా శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కమ్మపాడు అక్కమ్మ పేరంటాళ్ల దేవస్థానంలో శివరాత్రి కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు.

హనుమంతునిపాడు: శివరాత్రిని పురస్కరించుకొని శివనామస్మరణతో ఆలయాలు మార్మోగాయి. వీరరాంపు హోంకారేశ్వర దేవాలయం, చిన్న ముప్పళ్లపాడు దోమలేటి ఒడ్డున వెలసిన త్రిపుర సుందరి సంగమేశ్వర ఆలయంలో, నందనవనం వెలుగొండపై వెలసిన మల్లసప్ప శివాలయంలో, ను కొండారెడ్డిపల్లిలో మల్లేశ్వరస్వామి ఆలయం, ఇతర ఆలయాల్లో శివరాత్రి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. భక్తులకు అన్నదానం చేశారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కొండపి: శివరాత్రి పర్వదినాన్ని మండల ప్రజలు కన్నుల పండువగా నిర్వహించారు. స్థానిక శివాలయంతో పాటు ఉప్పలపాడు, ముప్పవరం, పెదకండ్లగుంట, పెరిదేపి తదితర గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులు మహాశివరాత్రి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. ఉపవాసం ఉండి జాగరణతో కూడిన శివధ్యానం చేస్తే పుణ్యం లభిస్తుందని భక్తుల నమ్మకం.

సింగరాయకొండ: మండలంలోని శివాలయాలు శనివారం శివ నామస్మరణతో మార్మోగాయి. కనుమళ్ల పంచాయతీ చిన్న కనుమళ్ల లోని శ్రీ రాజరాజేశ్వరి, జగదీశ్వరీదేవి, అమర లింగేశ్వరస్వామి దేవస్థానంలో శివలింగానికి పంచామృతాభిషేకాలు, కళ్యాణోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు పాపిశెట్టి వెంకటేశ్వర్లు స్వామి ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు. మహాలక్ష్మమ్మ దేవస్థానంలో శివలింగానికి లక్ష బిల్వార్చన జరిగింది. శానంపూడి, సోమరాజుపల్లి, కలికవాయ, బింగినపల్లి, పాత సింగరాయకొండలోని ఆలయాల్లో శివలింగానికి పూజలు నిర్వహించారు.


మర్రిపూడి: కూచిపూడిలో శివలింగాన్ని ప్రత్యేకంగా అలంకరించిన దృశ్యం

జరుగుమల్లి (సింగరాయకొండ): కె. బిట్రగుంటలోని కాలభైరవ స్వామి దేవస్థానంలో హోమాలు, అభిషేక పూజలు నిర్వహించారు. తమిళనాడు మాజీ సీఎస్ పాపిశెట్టి రామ్మోహనరావు ఆధ్వర్యంలో భక్తులకు అఖండ అన్నదానం నిర్వహించారు.

పొన్నలూరు: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని చెన్నిపాడులో వెలసిన శ్రీ సంగమేశ్వర స్వామికి భక్తులు శనివారం విశిష్ట పూజలు నిర్వహించారు. జిల్లాతో పాటు రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు ప్రత్యేక వాహనాల్లో అధిక సంఖ్యలో వచ్చి సంగమేశ్వర స్వామిని దర్శించుకోని మొక్కులు తీర్చుకున్నారు. కొండపి వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు, పీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మాదాసి వెంకయ్య, దామచర్ల సత్యతో పాటు పలువురు ప్రముఖులు మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ పూజారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. దేవస్థానం చైర్మన్ బూచిరాజు మాల్యాద్రి, ఆలయ పెద్దలు వసతులు ఏర్పాటు చేశారు. జాగారం చేసే భక్తుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేయగా, సీఐ ఎం. శ్రీనివాసరావు, ఎస్సై దాసరి రాజారావు బందోబస్తు నిర్వహించారు.

కందుకూరు అర్బన్: పట్టణంలో మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని స్కంధపురి సోమేశ్వరస్వామి దేవాలయం, పడమటి పడమటి బలిజపాలెంలోని ఏకాంబేశ్వరస్వామి, కనిగిరి రోడ్డులోని శివాలయం భక్తులతో కిటకిటలాడాయి. సోమేశ్వరస్వామి దేవాలయంలో అభిషేకాలు ఘనంగా జరిగాయి. సుమారు 5వేల మంది భక్తులు స్వామిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ మొదడుగు వెంకట నరసింహారావు, కార్య నిర్వాహణాధికారి వి.రవికుమార్, కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాసరావు, తాతా మానస జలేంద్రలు భక్తులకు ప్రసాదాలు, మంచినీటి ప్యాకెట్లు అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. రాత్రికి గుడి రథోత్సవం, స్వామి కల్యాణం, అర్ధరాత్రి లింగోద్భవ పూజ నిర్వహించారు. ఏకాంబేశ్వరస్వామి దేవాలయంలో శివుడికి విశేషపూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు దారం మాల్యాద్రి, వెంకటరమణయ్య, గోకరాజు మాధవరావు, దారం కృష్ణమనాయుడు, శిగ రమేష్ తదితరులు విద్యుత్ ప్రభతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

గుడ్లూరు: మహా శివరాత్రి పర్వదినాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శివాలయాలు తెల్లవారుజాము నుంచే భక్తుల శివనామస్మరణలతో మార్మోగాయి. పురాతన నీలకంఠేశ్వర ఆలయం, కొత్తపేటలోని శివాలయం తెల్లవారుజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. నీలకంఠేశ్వర ఆలయంలో పార్వతీ అమ్మవారిని పట్టువస్త్రాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ పూజారి లక్ష్మీనరసింహాచార్యులు ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు. రాత్రికి శివపార్వతుల గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయం వెలుపల విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేసిన ప్రభ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రజలు జాగారం చేయడానికి సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. కొత్తపేట శివాలయంలో ప్రత్యేక పూజలతో పాటు అన్నదానం ఏర్పాటు చేశారు. ఆలయం ముందు ఆలయ కమిటీ సభ్యుడు పున్నేపల్లి శ్రీనివాసులు ఉప్పుతో చేసిన శివలింగం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

లింగసముద్రం: మహాశివరాత్రిని పురస్కరించుకుని లింగసముద్రంలోని తిరుమణిశెట్టి కోటయ్య మందిరానికి, మొగిలిచర్లలలోని దత్తాత్రేయస్వామి మందిరాలకు భక్తులు పోటెత్తారు. శనివారం తెల్లవారుజామున నాలుగు గంటల నుంచే భక్తులు మందిరాలను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. మొగిలిచర్లలో కోలాటం ఏర్పాటు చేశారు. లింగసముద్రంలో అయ్యప్పస్వామి దేవాలయం వద్ద, క్రిష్ణమోహన్ వైద్యశాల పక్కన అన్నదానం ఏర్పాటు చేశారు. మొగిలిచర్లలలో దత్తాత్రేయ స్వామి మందిరం వద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. డీఎస్పీ కండే శ్రీనివాసుల ఆధ్వర్యంలో ఇద్దరు సీఐలు, నలుగురు ఎస్సైలతో పాటు 120 మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. లింగసముద్రం, మొగిలిచర్లకు కందుకూరు, కావలి డిపోల నుంచి 65 బస్సులను ఏర్పాటు చేశారు.


పడమటి బలిజపాలెంలో ఏర్పాటు చేసిన విద్యుత్ ప్రభ

ఉలవపాడు: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారు జాము నుంచే ఆలయాలు భక్తుల శివనామ స్మరణలతో మిన్నంటాయి. మన్నేటికోటలోని అమర లింగేశ్వర స్వామి దేవస్థానానికి భక్తులు పోటెత్తారు. అమర లింగేశ్వరునికి లింగోద్భవ అభిషేకంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి రుద్రాభిషేకం చేశారు. నెల్లూరు, ప్రకాశం జిల్లాల నుంచి భక్తులు భారీగా తరలి వచ్చారు. ఉలవపాడులోని నీలకంఠేశ్వర స్వామి ఆలయం, రాజుపాలెంలోని రత్నసాయి మందిరం శివాలయంలో భక్తులు భారీగా తరలివచ్చి పూజలు చేశారు. ఎస్సై త్యాగరాజు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. దేవదాయశాఖ కార్యనిర్వాహణాధికారి జానకమ్మ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు.

టంగుటూరు: స్థానిక రావూరి సోమయ్య నగర్లోని వేంచేసియున్న శ్రీ అంగాళపరమేశ్వరి ఆలయంలో మహాశివరాత్రి సందర్భంగా శనివారం వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి వరికూటి అశోక్‌బాబు ప్రత్యేక పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. జేసీఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు, బీనిడి ఉదయకుమార్, రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, సూదనగుంట వెంకటస్వామి, ఏఎంసీ డైరెక్టర్లు కొమ్ము సురేంద్ర, టంగుటూరి రామకృష్ణ, నాయకులు తన్నీరు చిన్నవీరనారాయణ, దుగ్గిరాల పేర్రాజు, కొమ్ము కొటేశ్వరరావు, మేదరమిట్ల భరత్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మర్రిపూడి: మండలంలోని కూచిపూడి, మర్రిపూడి, తంగెళ్ల, కాకర్ల, గుండ్లసముద్రం తదితర గ్రామాల్లోని శివాలయాల్లో మహాశివరాత్రి వేడుకలు నిర్వహించారు. కూచిపూడి శివాలయంలో శివటెంపుల్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

కనిగిరి రూరల్: మహా శివరాత్రి సందర్భంగా పట్టణంతో పాటు, వివిధ గ్రామాల్లోని శైవ క్షేత్రాల్లో ఎమ్మెల్యే, టీటీడీ పాలక మండలి సభ్యుడు బుర్రా మధుసూదన్ యాదవ్ శనివారం విశేష పూజలు, అభిషేకాలు, హోమ కార్యక్రమాలు, గణపతి పూజల్లో ఎమ్మెల్యే బుర్రా పాల్గొన్నారు. పలు చోట్ల అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ మహాశివుని కృపతో సర్వమానావళి సంతోషంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. కనకపట్టణంలో ఆలయ కమిటీ ఎమ్మెల్యే బుర్రాకు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, మాణిక్యరావు, ఎంపీపీలు ప్రకాశం, రామన తిరుపతిరెడ్డి, మహాలక్ష్మమ్మ, జెడ్పీటీసీలు కస్తూరిరెడ్డి, లక్ష్మీ కాంతం రెడ్డి, ఏపీ మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పెరుగు మురళీ కృష్ణా, పార్టీ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు టి. సుజాతా రెడ్డి, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగనాయకులరెడ్డి, సుబ్బారెడ్డి, పెన్నా ఏడుకొండలు, బొర్రారెడ్డి, బి పిచ్చిరెడ్డి, ఓకేరెడ్డి, ఇతర నేతలు పాల్గొన్నారు. శివాలయాల్లో ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, మాజీ మంత్రి ముక్కు కాశిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వై సరితా ప్రసాద్‌రెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యులు వైఎం ప్రసాద్‌రెడ్డి, కుందురు తిరుపతిరెడ్డిలు వేర్వేరుగా విశిష్ట పూజలు చేశారు. కొండపై ఉన్న విజయమార్తండేశ్వర స్వామి, సాయిబాబా గుడి, నందనమారెళ్ల, చిన ఇర్లపాడు, పునుగోడు తదితర ఆలయాల్లో వివిధ రూపాల్లో కొలైవెన మహా శివునికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. బాబా గుడిలోని భవానికి శంకర స్వామికి రూ లక్ష విలువ చేసే 108 వెండి పుష్పాలను అజ్ఞాత భక్తులు అందచేసినట్లు కమిటీ అధ్యక్షుడు దేవకి సుబ్రహ్మణ్యం తెలిపారు. పిరమిడ్ స్పిర్చువల్ కమిటీ ఆధ్వర్యంలో బోధి ధర్మ స్కూల్ ఆవరణలో శివోహం జాగరణ ధ్యానోత్సవం జరిగింది.


ఉప్పలపాడు శివాలయంలో అలంకరణలో శివయ్య

పామూరు: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మండలంలోని అనుమునిగిరి శ్రీశివరామ బ్రహ్మేంద్ర స్వామి క్షేత్రంలో శనివారం రాత్రి ఎమ్మెల్యే, టీటీడీ పాలకమండలి సభ్యుడు బుర్రా మధుసూదన్‌యాదవ్ ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆయన వెంట వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగసాని హుసేన్ రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు, కందుల శ్రీనివాసులురెడ్డి, జి.వెంకటేశ్వరరెడ్డి, మందిరెడ్డి రామసుబ్బారెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు పాల్గొన్నారు. రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యనారాయణ రెడ్డి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు కందుల శ్రీనివాసులురెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, సన్మానించారు.

పీసీపల్లి: మండలంలో శివరాత్రి పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. పెదయిర్లపాడులో వెలసిన మల్లేశ్వర స్వామి దేవస్థానంలో శివపార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు. కల్యాణాన్ని తిలకించేందుకు భక్తులు భారీగా తరలివచ్చారు. భక్తులకు అన్నదానం చేశారు.

టంగుటూరు: మహాశివరాత్రి సందర్భంగా జమ్ములపాలెం 1116 శివలింగాల ఆలయంలో ఐక్యత లెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 3000 మందికి అన్నదానం చేశారు. ట్రస్టు అధ్యక్షులు రవి ట్రస్టు సభ్యులు రామారావు, ట్రెజరర్ పద్మహ పున్నమ్మ పాల్గొన్నారు.


చంద్రమౌళేశ్వర స్వామి ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు


పామూరు సహస్రలింగేశ్వరస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న భక్తులు


సంగమేశ్వర ఆలయంలో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం


మన్నేటికోటలో అమరలింగేశ్వరస్వామి దర్శనానికి బారులు తీరిన భక్తులు


కొండపి శివాలయంలో భక్తులు


లింగసముద్రంలో క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL ANDHRA PRADESH AT VISAKSHAPATNAM
O.A. NO. 270 OF 2021

Between :
Central Bank Of India, Kandukur Branch, Prakasam District
Represented by
ITS Chief Manager R.O, Regional Office, Guntur .... APPLICANT

And

1. M/S Trendy Rocks, Prop Srirama Vijay Shankar, Plot No. 532-A, APIIC - IALA, Annangi Village, Maddipadu Mandal, Prakasam District
2. Srirama Vijay Shankar, S/o Late Nagaiah, H.No. HIG-8, Phase No 9, K.P.H.B.Colony, Balanagar, Rangareddy, Hyderabad - 500072. ..... DEFENDANTS

SUMMONS BY WAY OF PAPER PUBLICATION TO SHOW CAUSE WHY THE RELIEF SOUGHT SHOULD NOT BE ORANTED

WHEREAS the applicant has instituted an application U/S 19 of the Recovery of Debts Due to Banks and Financial Institutions Act, 1993 against you for the recovery of sum mentioned therein together with current and future interest -and other reliefs. You are hereby summoned to appear and file written statement before this Tribunal at 10.30 a.m. or at such time immediately thereafter according to the convenience of Tribunal on 27-03-2023 to answer the claim.

2. You are directed to collect the annexure on your appearance before the Tribunal. **3.** If you intend to file any documents, you may file the same with a list along with the written statement. **4.** You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed. **5.** Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceedings will be heard and determined in your absence.

Give under my hand and the seal of this Tribunal on this 14th Day of Dec 2022

Singnture of the Officer
Authorized to issue summons

కల్యాణం..కమనీయం

పామూరు: స్థానిక నెల్లూరురోడ్డులోని బ్రహ్మంగారి మఠంలో వీరబ్రహ్మేంద్రస్వామి, గోవిందమాంబ కల్యాణోత్సవం అర్చకుల వేదమంత్రాల నడుమ నిర్వహించారు. అర్చకులు పేర్నపాటి నారాయణ, కమలేష్‌కుమార్‌లు స్వామివార్ల మూలవిగ్రహమూర్తులకు విశిష్ట పూజలు చేశారు. విశ్వబ్రాహ్మణసంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం

టంగుటూరు: రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా రావాణ శాఖ డిప్యూటీ కమిషర్ కృష్ణవేణి అన్నారు. మహాశివరాత్రి సందర్భంగా స్థానిక పాతుల చెంచయ్య నగర్లో రాష్ట్ర కుంటి మల్లారెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని శనివారం ఆమె ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో జిల్లా రావాణాశాఖ డిప్యూటీ కమిషర్ కృష్ణవేణితో పాటు 35 మంది రక్తదానం చేశారు. రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, సంఘం యువజన అధ్యక్షుడు పిలిచర్ల కోటిరెడ్డి, సెక్రటరీ పి. హరీషు పాల్గొన్నారు

మాలకొండ ఆదాయం రూ.9,16,495

వలేటివారిపాలెం: మాలకొండ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆదాయం శనివారం రూ.9,16,495 వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబీ శ్రీనివాసరావు తెలిపారు. ఆదాయంలో భాగంగా కుంకుమార్చన రూ.26,560, తలనీలాలు రూ.31,650, ప్రత్యేక దర్శనం రూ.2,98,100, లడ్డుప్రసాదాలు రూ.2,03,945, అన్నదానం రూ.2,61,750, రూమ్‌అద్దెలు రూ.32,960 వచ్చినట్లు పేర్కొన్నారు.

నేడు అవగాహన సదస్సు

జరుగుమల్లి (సింగరాయకొండ): జరుగుమల్లి మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం వద్ద ఆదివారం మధ్యాహ్నం 2 గంటలకు గృహ సారథులు, గ్రామ సచివాలయ కన్వీనర్లకు అవగాహన సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ కన్వీనర్ వరికూటి అశోక్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొంటారని నేతలు తెలిపారు.

టీడీపీని వీడి బీజేపీలో చేరిన లక్ష్మణ్

పొన్నలూరు: మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన టీడీపీ మండల కార్యనిర్వహణ కార్యదర్శి పెరిక లక్ష్మణ్ టీడీపీని వీడి బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షుడు పీవీ శివారెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి మోదీ చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పాలన నచ్చి బీజేపీలో చేరానన్నారు.

200 మందికి వైద్య పరీక్షలు

సింగరాయకొండ: స్థానిక దేవి సీ ఫుడ్స్ కంపెనీలో శనివారం ఒంగోలు ఉపాస్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. 200 మందికి బీపీ, షుగర్, ఈసీజీ వంటి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ ప్రకాష్‌చావల, డాక్టర్ జి. శ్రీనివాసులు, కె. జ్యోత్స్న, డాక్టర్ కె. అనిల్‌కుమార్, కంపెనీ జనరల్ మేనేజర్ మోహన్ బాబు, పీఆర్‌ఓ అర్థాకుల కృష్ణ పాల్గొన్నారు.

వినికిడి యంత్రం పంపిణీ


వినికిడి యంత్రం పంపిణీ చేస్తున్న జేసీఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు

టంగుటూరు: స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామానికి చెందిన కోటిపల్లి లింగాలు చెవిటి కారణంగా బాధపడుతున్నారని గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కొండపి నియోజకవర్గ ఇంచార్జి వరికూటి అశోక్‌బాబు దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్లారు. దీంతో స్పందించిన అశోక్‌బాబు వారికి వినికిడి యంత్రం అందేలా చర్యలు తీసుకున్నారు. జేసీఎస్ మండల కన్వీనర్ చింతపల్లి హరిబాబు చేతుల మీదుగా శనివారం వినికిడి యంత్రం పంపిణీ చేశారు. బీనిడి ఉదయకుమార్, ఏఎంసీ డైరెక్టర్ టంగుటూరి రామకృష్ణ, మన్నం వెంకయ్య, వికలాంగుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు పసుమర్తి రాజేషు, దాసరి సుబ్బారావు, కసుకుర్తి నవీన్, కందుల రామమూర్తి, కసుకుర్తి వెంకటేశ్వర్లు, రాములు పాల్గొన్నారు.